" ఒరే, మెట్టిగా ! నాయకుడూనువ్వూకలసి పట్టుకుని సైకిలాపు సేయండేహె. మొదవేసాలూ? యీరు మొవరో ఓపాలి బుద్ధిసెపదారి " అన్నాడు మునసబు తక్షణం సైకిళ్ళు పట్టుకుని మెంత పెనగులాడుతున్నా విడవకుండా ము రి నీతీసుకొచ్చేరు మునసబుగారి దగ్గరకు. " ఏవ్వూరుబాబుల్లాలామీాది " అన్నాడురాజు. "What stupids are these " అన్నారు మొగమ్మాయిగారబ్బాయిగారితో " It will be like this with these poor villagers " అని సమాధానం చెప్పి మా సైకిళ్లు తీసుకొచ్చిన వీడిమీాద కేసు పెడతాను వేళాకోళ మనుకున్నావా Central jail కి వేయిస్తా. పోరుగూరి వాళమనా ! అని దబాయిస్తూ కేకవేశాడు. " ఇంకానూ త్తావేంటిరా? " అన్నారు మునసబుగారు. దాంతో " ఈమొదవేసాలేంటి మీాదాడోరో ? మొగోరో? " అన్నాడు రాజు. " ఆడవారమే ఏమిటికీ గందరగోళము " అని గట్టిగా అన్నారు అమ్మాయిగారు. మేము ఓవర్సీలు గారి తాలూకని చెప్పకపోతే వారికి బహుమతులు ముట్టేవే ఓవర్సీలుగా రండం తోటే గుండెనీరై కాళ్లమీాద పడ్డాడు మునసబు. వంద రూపాయలు ఓర్సీలుగారికి సమర్పించుకొని బ్రతుకు దేవుడా అని బయట పడ్డాడు.

" మొగమ్మాయిలేరా ! ఈరు పట్టణాసంలో ఆడోరూ మొగోరు ఆనాలు తెల్దు కామోను" అనుకుంటూన్నారు ఒకళ్లతో నొకళ్లు.

మొగమ్మాయిల సంగతి తెలుసుకుందుకు వందరూపాయ లొదిలేయి మునసబుకని ఊరంతా చెప్పుకున్నారు. ఆడాళ్లు లాగులు కట్టుగోడం వల్ల యింత పనైందని కొన్నారు కొందరు. ఏమైతేం వాళ్లు మొగమ్మాయిలు.

## "××××××దాస్ ESQ."

సరిశిపురం వెంకటతిరుపతి పట్నాయుక్

" సహజ గ్రామ్యకవి "

అంతటితో పూరుకున్నాడంటూరా, యీసారి రంగభూమిమీాద వాలేడు, ××× దాస్ Esq, తన సమాజంతో నాటక సంఘం స్థాపించాడు " శ్రీ బాలకళానాట్య మండలి" అని మంచిముహూర్తం జూచి వర్జంతో నటులకు కౌమారదశావేశించినా, "బాల" అనిన్నీ కళాసూన్యమైనా, "కళా" అనన్నీ నటనాసామర్థ్యం లేకపోయినా "నాట్య" అనిన్నీ, పూరికొకడుఆవేళకువచ్చినా, "మండలి" అనిన్నీ పేపరు బ్యూటీకి గజమున్నర టైటిల్సు పెట్టడం, యిప్పటి కిరాయినాటక సమాజాలికి మామ్మూలు అయివున్నది. అట్లుగాక మనవాడు తననైపుణ్యాన్నిబట్టి ఆపేరు పెట్టుకున్నాడు.

దాసుగారికి 16 యేండ్లుంటాయి, నెలజీతానకు 25 యేండ్లుంటాయి, తక్కిన నటులుమాత్రం దాదాపు రెండుపరీభవలు బాగా ముదిగినవారే, స్త్రీలు "స్త్రీ" పాత్రలు, పురుషులు "పురుష" పాత్రలు ధరిస్తారని మెడ్వర్టైజిమెంటుజేస్తే కుర్చీటిక్కట్లు మెక్కువచెల్లేటందుకే. మనదాసుగారికి నెలజీతానకు యేపరసైతేనేం రంగంమీాదమాత్రం ఒకనిపెండ్లాన్ని యింకొకడు కౌగలించుకోవచ్చు

నసే యిప్పటి నాట్యశాస్త్రం చెప్తుంది. మనదాసు గారి వుద్దేశ్య మేంటంటే; ఫలానికిమూలం శాఖలు, వాటికి మూలంకాండం దానికిమూలం బీజం దానికి మూలం యెరువు, దానికి మూలంపృధ్వి, దానికిమూలం ఫణి, దానికిమూలం సంద్రం, దానికిమూలం కృష్ణుడు, అతనికి మూలం రాధ, యిందులోనేది భిన్నమైనా ఆఫలం ఫలించదు. ఫలించినా రుచించదు. అలాగే, నటులు కవులు మ్యూజికర్సు ప్రేక్షకులు అందరూ ఒక్కమాదిరిగానే ప్రవర్తించాలి. అటువంటిది యిప్పుడు కొరదా అయినందువల్ల తానుపూనుకొని నాట్యకళామాతను కవితామాతను ధన్యులజేయుటకు కచ్చ కట్టేడు.

నూతనపక్కీ ! పౌరాణికప్లాటు !!

తే 1-9-35 నవీన నటన !!!

శ్రీ దుర్గాప్రసాద్ శిల్పచిత్ర భవనంలో
శ్రీయుత టోపీదాసుగారిచే రచింపబడిన.

---

ప్రణయసంగీత అభినవఅభినయ కృష్ణతులాభార్.

---

— ముఖ్య పాత్రలు —

కృష్ణుడు:—రంగమార్తాండ, రంగనవరత్న, నటనాకౌశల, విద్వన్నటశేఖర, స్వంతసువర్ణహస్తకంకణ బిరుదాంకితులగు శ్రీ శ్రీ శ్రీ కుచ్చు టోపీదాస్‌గారు. (సినీమాషార్, గ్రామోఫోన్ రికార్డిష్టు కాబోవు చున్నారు.)

సత్యభామ:—నటకావంసత, గానకోకిల, మిస్. నెరజాణాభాయి.

నారదుడు:—"జగమెరిగిన బ్రాహ్మణునకు జందెమేల" శ్రీయుత గప్‌చిప్ రావుగారు.

వసంతకుడు:—గానగార్ధభ యిండియన్ చార్లి చాంప్లెన్ మాష్టర్ శంభుశాస్త్రిలుగారు.

తదితరులు సమర్ధులు.

రేట్లు:—2-15-11, 1-7-11, 0-11-11, 0-5-11.

రూల్సు యధాప్రకారమే

నెఱజాణాభాయి మేనేజరు.

యిలా పెద్దపెద్ద అక్షరాలతో బారిడేసి కాగితాలు పంచారు నాటిరాత్రి యీవింత నాటకాన్ని చూడ్డానికి, కార్లతో, సైకిళ్లతో, బళ్లతో, జట్కాలతో, స్లిప్పర్లతో, డూప్లికేట్ లేడీస్‌తో, లవకుశటాకీ చూచేందుకు వచ్చేటట్టు వచ్చారు ప్రజ. యిసుకపోస్తే వ్రాకరాలదు. యెలాగో 11 గంటలకి బిగన్ చేశారు. యీవచ్చేవాళ్లంతా నెరజాణనుచూడ్డానికేసుమండీ యెందుకంటే నెల్లూరు నెఱజాణ బావినీరుత్రాగి పెంకెతనం సంపాదించింది. కాకినాడ నెరజాణ కవిపండిత భావఅమృతం త్రాగి, చదువరుల ఆహ్వానామృతం పానంచేసి కీర్తి గడిస్తుందిగాబట్టి.

ఇంక నాటకం.

(తెఱయెత్తేరు)

సైకలుకట్టుకట్టి, హాఫ్‌షర్టుతొడిగి, భుజంమీద ఫిడేలుపెట్టి కుడిచేతిలో దాన్నివాయించే గుఱ్ఱపువెంట్రుకల యీచపట్టుకొని, కోరమీసాలతో, తలముడితో కుర్చీపై కూర్చొని "నారదమహాముని" యుండగా: జరీ కంటెగుబాడీ, రేవన్‌సిల్కు పరికిణీ, గ్లాస్కోపైటవేసి, బర్మాశాండిల్సు తొడుక్కొని, బరోడాపక్షిలా నిలువబడి "సత్యభామ" యుండగా, తెఱలేచుచు.

నార:—ఈవ్రతమువల్ల నిశ్చయముగా నీపతి నీ స్వాధీనము కాగలడు.

సత్య:—మరేవిధంగా స్వాధీనం గాడన్నమాట!

నార:—కాకేమి, అందులో అనేకచిక్కులున్నాయి

సత్య:—యేమది ?

నార:—తిరుపతివెంకటేశ్వర్లుకు మొక్కితే పూర్తిగా బుజ్జి దెక్కించీయాలి.

సత్య:—కాఫీలా కత్తిరించగూడదా ?

నార:—కూడదు. యిదిశులభసాధ్యమని చెప్పేను.

సత్య:—మరి మీాకు దానమిచ్చేస్తే నాపతి నా దగ్గరుండకుగా ప్రీతిఫలిత మేంటి ?

నార:—దానానంతరం నీపతిని తూచి ఆయెత్తు ధనంగాని మరియే వస్తువుగాని యిచ్చి మళ్లీల గ్రహింపవచ్చును.

సత్య:—సరే ధనానికేమిలోటు శమంతకమణి వున్నదిగదా.

నార:—సరే నేను పోతాను (అని డ్యాన్సింగు గరల్‌లాగు గంతుతూ నిష్క్రమణ.

తెరదిగింది.)

## —♦ రెండవ సీను ♦—

(హాఫ్‌ఫేటులో షర్టుదూర్చి ష్టాకింగ్సుకాలోలు పంప్‌షూ్యజ్, నెక్‌టై ఒకచేతులో రివాల్వరు, ఒకచేతిలో యీావినింగుహేట్, ఫ్రెంచికటింగు బెంగాళీకాస్ఫింగు సిగరెట్టు కాలుస్తూ కృష్ణుడునిల్చున్నాడు. డోల్లుపోసి, టర్కీతువాలు మీాదవేసి విశల్ కాప్పుతో వసంతకుడు, పండుకొని సత్యభామయుండగా తెఱలేచును.)

కృష్ణు:—నీకోర్కేదో చెప్పాలిగాని, యిలా అలిగితే సంసారమెలా చేస్తాము ? చెప్పు ! మన లోమాట, నేనేం డిసీవ్ చెశానో చెప్పు ? సవరించుకుంటాను.

సత్య:—ఓ ! దిద్దుకోవడంచాలు నీయొక్క మాయలు నాకుతెలుసు, యేదీ ! మొన్న తెస్తానన్న బ్రోచస్.

కృష్ణు:—కరువేంటి, రోల్డుగోల్డు కంపెనీకి వ్రాసి రెండు డజనులు తెప్పిస్తాను.

సత్య:—మరి నేను నిన్న రమ్మన్న టైముకేమి రాలేదు !

కృష్ణు:—యెంతవేళకు రమ్మన్నావు ?

సత్య:—అబ్జహితుడను కారాగృహాధికారి

దిళవు:లను తల్పులను వేయదలచుచుండ

తుమ్మెదలు దొంగలట్టుల తొలగిపోవ

యత్న మొనరించుసమయాన హాయిగాను

వ:—రమ్మని చెప్పలేదూ ?

కృష్ణు:—క్షమించు యెందుకు రమ్మంటివో ఆ కోర్కె యిప్పుడు (అని కౌగలించుకొనును)

సత్య:—పోనియ్యండి కాని నాకోరికొక్కటుంది తీరుస్తారా !

కృష్ణు:—వేయికోరుము తీరుస్తాను.

సత్య:—ఒట్టుపెట్టుకో ?

కృష్ణు:—నీసాక్షి, నీపాదంసాక్షి, (అని సత్యభామతలపై చేయవేయును.)

సత్య:—భర్తని దానమిస్తే అనేక లాభాలున్నాయని నారదమహారాజు, కాదు మహాముని చెప్పేడు ? వింటున్నారా !

కృష్ణు:—ఆతనిదగ్గరకు పొమ్మంటావా యేంటి ?

సత్య:—పరవాలేదు, మళ్లీ మీాయెత్తు ధనమిచ్చి తీసుకోవచ్చునన్నాడు.

కృష్ణు:—నాయెత్తుధనం నీదగ్గరుంటుందా ?

సత్య:—అబ్బా ! పాపం పక్షికి తెలియతు మీాచేతుల్తోనే చేయించారుగాబోలు చైను లోళక్కలు పట్టీలు. అంతకూ కాకపోతే యవరి దగ్గరన్నా చేబదులు తీసుకుంటాను.

వసం:—ఫరవాలేదు ధనేతరాలైనా చాలును గదా, మాపెరటిలో పప్పురుబ్బే రోలుంది అదితెచ్చి పడేస్తా, ధనమేకావాలంటే చిన్నముక్క వ్రాస్తే యెంతకావాలంటే అంతేయిస్తా

కృష్ణ:—సత్యా! కొద్దిగా టీ తీసుకురా ?
సత్య:—(తెచ్చియిస్తా) నాకేం చెప్పరుకారు.
కృష్ణ:—సరే ఒప్పుకున్నాను గాని ఒకభయం.
సత్య:—యేమిటా భయం.
కృష్ణ:—

గోల్డుఫ్లేక్ సిగరెట్టు ♦ కాల్చుటమాన్పించి
ఘాటుకొరింబీడి కాల్చుచుననో
కాఫీ, టీ, యిడ్లీలు ♦ కాజేయమాన్పించి
కొండుగోధుమజావ, తిండికిమనో
షూటులు కోటులు ♦ బోకుకాదనిమాన్పి
సైకలుకట్టునే సైపమనునో
సైపమనునో, సైపమనునో ఓ, ఓ, ఓ, ఓ,
సైపమనునో.

(గోసుగా తెలదిగింది ప్రేక్షకులు సంతోషం తో నవ్వి పొంగేరు)

—ః మూడవ సీను ః—

తులలో కృష్ణుడుండగా కేలలేచును
సత్య తాంబూలాలిచ్చి

"ఇంక నాపతిని తూచుకొందును. (అని ఆభరణాలు వేయును.) తూగకున్న, వరుసగా, వంద రూపాయనోట్లు నాలుగు, యిన్సూరెన్సుబ్యాంకిరసీదు, ఫేస్‌పౌడరు డబ్బీ, పైటపిన్ను, యీజీచైరు, ధనేతరాలన్నీ వేసినా తూగలేదు. జపాను త్రాసేమోయని చూచిందికాని, కిపాయిత్రాసు గాగ్రహించి

"మునివర్యా తుదాకీ......ట్లూ (అని ఆలా పించి భట్టుమూర్తిలా యేడ్చింది. బలేగావుందని ప్రేక్షకులునవ్వేరు, హా! నాధా! అని నేలపడ్డది. నళిని సోడాతెచ్చి నోట్లో పోసింది.

నార:—కృష్ణా! లే! (లేవ) కూర్చో! (కూర్చోగా) లే! (లేవగా) రైటిజాటర్న్? (అట్లుచేయగా) మొగ్గవెయ్యి! (వేయ) గిరగిరతిరుగు? అని డ్రిల్లుచెప్పి రమ్మన్నాను.

సత్య:—అయ్యా! నానాధు డెంతబరువుండు?
నార:—నీకే తెలియకున్న నాకెట్లు తెలియును.
(నిష్క్రమణ)

వీధి—దృశ్యము.

నార:—"బళే మన్నిచాక బేరమూ," అని రాగమాలిక పాటపాడి, పౌరులారా!

"ఇతనిమీసమెసుడీ ♦ యిరువ్రక్క సగమేసి
గొరిగించియుండును గోటుగాను
ఇతనిగర్భమేసుడీ ♦ యెన్నియో యిడ్లీలు
మెక్కియుండినయట్టి మేటికడుపు
ఇతనిచేతులుసుడీ ♦ యెన్నియోసారులు
పేకాటలాడెను ప్రేమ్మితోడ
ఇతనికండ్లేనుడీ ♦ హిందుసుందరి బృంద
ముదుప్రవేశించె నందముగను.

వ:—సత్యభామ వస్తుంది యింకవేగంరా కృష్ణా
(ఇంతలో సత్యభామ వస్తుంది.)
సత్య:—నాధా! నాకేది తెలవు
కృష్ణ:—నా—మా......
నార:—డోంటాక్! నాపర్మిషన్ లేనిదే యెవరితో మాట్లాడకు.సర్టిఫికెట్ భారతీయుడైయిప్పుడి యేండ్లనుండీ తిటున్న యిడ్లీలు, వుప్మా, హల్వా, తక్కువ బరువుండుననుకున్నావా సత్యా!

ఇంతలో ఒకడువచ్చి మాకు యాక్టర్లు డిశీవ్ చేసినందున కొన్ని సీనులున్నా, ఆఖరున ఒక సీను ఒమేట్ చేశాముగావున క్షమించండి? నారదునికి మెడిలు, కృష్ణునకు గొలుసు, సత్యభామకు కప్పు యెవరోయిచ్చారు. హారతి పళ్లెముతో వెలిగించారు. మంచిగోల్లుగా అందరూ మంగళమెత్తేరు ప్రేక్షకులు లేచారు, ఆగోలలో యీ గోల సీనులెత్తేవాని చెయ్యి జారింది. యలక్ట్రిక్ యింజనారింది. నాచేతిలో కలంజారింది. నాట్యమాతతో కవితామాత పారిపోతుంది. ఆపండి ! బాబో ! ఆపండి !.........